# వెలుగు చూపిన చీకటి

## దేవరాజు మహారాజు, బి. విద్యాసాగర్ రావు

సుశీలకు పెండ్లయి అత్తవారింటికి పోయినప నుండి, వసంతకేమీ తోచడం లేదు. దినః సరిగానే జరుగుతోంది. నెల జీతం సరి తెచ్చుకుంటోంది. కాని సంతోషం లేదు. : భయాలు వెంటాడుతున్నాయి. ఏదో పిచ్చి మనసు తొలిచేస్తుంది. ప్రత్యేకం ఇదీ అని లేకుండా, నిర్దుష్టమైన రూపం లేని అస్పష్ట బాధ ఊపిరిలో పెరుగుతోంది.

'వసంతకేమి తోచడం లేదు, ఇన్నేండ్లుగా క తిరిగిన సుశీల దగ్గర లేకపోవడం వల్ల, స మంచితనం. స్నేహం భూతద్దాల్లో కనిపిస్తో ఇదికాకుండా సుశీల అంటే ఒకరకమైన పెరిగిపోతోంది. ప్రైమరీ స్కూలు హైస్కూలు వరకు కలిసి చదువుకున్నారు. తరగతిలో ఫేలయితే వసంతకు బాధనిపించ ఎందుకంటే తనతోటే చదువుకునే, తమతో ప్రక్క పోర్షన్లో అద్దెకుండే రంగనాధరా కూతురు సుశీల ఫేలయింది కనుక! ఒకర్ని ఒకరికి సంతృప్తి! పదో తరగతి బోర్డు పరీ పాసయినప్పుడు ఒకర్నిచూసి ఒకరికి సంత ఇద్దరూ కలిసి సినిమాకుపోతే, ఒకరికి మరొకరున్నారని సంతృప్తి. ఒకేరకం లంగ పరికిణీలూ కుట్టించుకున్నప్పుడు. ఒకేరకం కొనుక్కున్నప్పుడూ. ఒకర్నిచూసి సంతృప్తి. ఎవరి బంధువులు వారి వారి యిళ్ళ రావడం, పోవడం, సంబంధాలు కుదరకపోవ తల్లిదండ్రులు కసుక్కుని "మీకసలు పెం యోగం వుందో లేదో" అని ఆందోళన తున్నప్పుడు. ఒకర్నిచూసుకుని ఒకరికి ధై అటువంటిది ఏదో అనుకోని ప్రమాదం జరి అకస్మాత్తుగా సుశీలకు పెండ్లి నిశ్చయం కా అయిపోవడం, కూడా జరిగాయి.

వసంతకేమీ తోచడం లేదు-అప్పటో ఇంటర్ చదువుదామనుకున్నారు. వసంతః కంగా సహాయపడేవాళ్ళు లేరు. ఏదో దగ్గర టైప్ ఇనిస్టిట్యూట్‌లో టైప్ నేర్చుకు బంధువు సహాయంతో 'ఫల్గుణా ఎంటర్ ప్రైజెస్' అనే ప్రయివేటు సంస్థలో టైపిస్ట్‌గా ఉద్యోగం సంపాదించుకుంది. కాని ఉద్యోగం చేయాలని యింట్లో ఎవరికీ లేదు. ఆఫీసుకు పోనూ, రానూ అయ్యే బస్సు. రిక్షా చార్జీలు, స్వంత ఖర్చులూ పోనూ ఏదో కొంత మొత్తం మాత్రం మిగిలేది. దాంతో యింట్లో చిల్లర ఖర్చులు వెళ్ళేవి. పెళ్ళి కుదిరేదాకా నడవనీ అనుకున్నారు యింట్లో. సుశీల కుటుంబం ఓ మోస్తరుగా బావుంది. కాని ఎక్కువ చదివిస్తే, ఎక్కువ చదివినవాణ్ణి, ఎక్కువ కట్నం యిచ్చి తీసుకురావల్సి వస్తుందని, అది తమవల్ల కాదని, అంతటితో ఆపేశారు. మూడేళ్ళు యిలాగే గడిచాయి.

అప్పుడప్పుడు శకుంతల విషయాలు తెలిసేవి. శకుంతల వీళ్ళ క్లాసుమేటు ప్రతిదానికి వాదించేది. మూఢనమ్మకాలమీద ఉపన్యాసాలిచ్చేది. క్లాసులో కొందరు మెచ్చుకునేవారు. కొందరు ఖరితెగించింది అనేవారు. ఉన్నట్టుండి 'మొగుడు వచ్చినవాళ్ళందరూ బొట్టు ఎందుకు పెటుకోగూడదు? -అని గంభీరంగా ప్రశ్నించేది లంచ్ టైమ్‌లో. లంచ్ తీసుకుంటున్న మిగిలిన ఆడపిల్లలందరూ ఆశ్చర్యపోయేవారు. వెంటనే మళ్ళీ వివరణ కూడా యిచ్చేది. 'అవసరం లేదు. మొగుడు చస్తే చచ్చాడు బొట్టు పెట్టుకోవాల్సిందే-గాజులు తొడుక్కోవాల్సిందే, రంగు చీరెలు కట్టుకోవాల్సిందే. మంచివాడు దొరికితే మళ్ళీ పెళ్ళి చేసుకోవాల్సిందే - ఏం ఎందుకు తీసెయ్యాలి. మొగుడితో వచ్చిన తాళి, మట్టెలు తీసెయ్యండి. బొట్టూ గాజులు చిన్నప్పటి నుంచి వున్నవేకదా. ముసలితనం వస్తే పోనీయ్. యవ్వనంలో వున్న ఆడపిల్లలు మరొకణ్ణి జీవిత భాగస్వామిగా చేసుకోవడంలో తప్పేమిటి?....'

ఆధోరణికి కొందరు హేళనగా నవ్వుకునేవారు. కొందరు సీరియస్‌గా ఆలోచించేవారు. సుశీల, వసంత, శకుంతల విపరీతపు వాదనలకు నొచ్చుకునేవారు. శకుంతల వీళ్ళిద్దర్నీ ముసలమ్మలని, చాదస్తురాండ్రని, పిరికివాళ్ళని, అందరిముందు, అందరితో అనేది. శకుంతల పక్షం వాళ్ళు గేలిచేసేవారు. అయినా భయం- శకుంతలతో వాదం పెంచుకోవాలంటే— ఆ శకుంతల విషయాలు అప్పుడప్పుడూ తెలిసేవి.

శకుంతల ఇంటర్ చదవలేదు. పెళ్ళిచేసుకుంది. భర్తతో తనకు సరిపడదని తెలుసుకుంటూనే. సహనంగా ఇద్దర్ని కని-చివరకు ఈమధ్యే మొగుణ్ణి వదిలేసి, - ఓ ప్రయివేటు పాఠశాలలో ఉద్యోగం సంపాదించుకుని నైట్ కాలేజీలో చదువుకుంటోంది.

శకుంతల విషయం మాట్లాడుకుంటున్నప్పుడు ఇదరి గుండెలూ పిచుపిచు మంటూండేవి. ఎంత ధైర్యం దానికి అని నోళ్ళు వెళ్ళబెట్టేవారు. అవే పరిస్థితులు తమ కెదురైతే ఎలా? అని భయపడేవారు. ఇద్దరూ భయపడేవారు గనక, ఒకర్ని చూసి ఒకరికి సంతృప్తి.

అలాంటి సంతృప్తి యిప్పుడు వసంతకు దొరకడం లేదు. సుమారు నెల నుండి సుశీల ఏవో పూజలు చేసింది. బంగారు గాజులు చేయించుకుంది. అవి పెట్టుకుని దగ్గర్లోనే వున్న యాదగిరి లక్ష్మీనృసింహ స్వామిని దర్శనంచేసుకుని వచ్చింది ఇలాంటి విషయాల్లో ఇంట్లో అందరూ సుశీలకు సహాయంగా వుంటున్నారు. ఎన్నో మొక్కులు మొక్కి వచ్చిందట- ఆదేం మహత్యమో- వచ్చిన వారంలోనే పెళ్ళి నిశ్చయమైంది. మరో నెలకే పెళ్ళయి పోయింది. సుశీల వెళ్ళిపోయింది. ఉత్తరం కూడా వ్రాయలేదు. అందుకే వసంతకేమీ తోచడం లేదు.

దీపావళి పండగకు సుశీల తన భర్తతో సహా పుట్టింటికొచ్చింది. వాళ్ళిద్దర్నీ చూస్తుంటే ఎంతో సంతోషంగా వుండేది. వెను వెంటనే తన అభాగ్యానికి చింతించాల్సివచ్చేది. సగర్వంగా పరిచయం చేసింది భర్తను సుశీల. అతనిది మామూలు ఉద్యోగమే అయినా బాగా చదువుకున్నవాడులా వున్నాడు. గంభీరంగా వున్నాడు. ఓవారం సరదాగా గడిచింది.

సుశీల వెళ్ళిపోయేముందు వసంత కొంత వ్యవహార దక్షతను ప్రదర్శించి, పెళ్ళికి ముందు సుశీల చేసిన పూజల వివరాలు, మొక్కుల వివరాలూ తెల్సుకుంది. ఆ గాజుల మహత్యం మీద తనకు నమ్మకం కుదిరిందని, అవి యిచ్చేసి వేరేవి చేయించుకొమ్మని, వాటి ఖరీదు నెల నెలా కొంత కొంత తీర్చుకుంటానని, పెళ్ళనువ్వే చేసిందానివవుతావనీ సన్నగా యేడ్చింది. 'ఈమాత్రానికేనా?' అంటూ సుశీల బంగారు గాజులిచ్చి వెళ్ళింది.

గాజుల్ని వేసుకున్న నాటి నుండీ వసంతకు కొండంత ధైర్యం హెచ్చింది. సంతోషం పెరిగింది ఇక త్వరలో పెళ్ళి అవుతుందని. బజార్లో, ఆఫీసులో యువకులంతా తననే చూస్తున్నారనీ అనుకుంది. మూడ్రోజుల తర్వాత యింటి పక్కనే వున్న మిల్క్‌బూత్ క్యూలో ఉదయాన్నే కొత్త వ్యక్తి కనిపించాడు. మరునాడు

> అలాంటి సంతృప్తి ఇప్పుడు వసంతకు దొరకడంలేదు. సుమారు నెలనుండి సుశీల ఏవో పూజలు చేసింది. బంగారుగాజులు చేయించుకుంది. అవి పెట్టుకుని యాదగిరి నరసింహస్వామి దర్శనం చేసుకొచ్చింది.




రేషన్ క్యూలో వెనకే వచ్చి నిలబడ్డాడు. రో
నాడు కిరసనాయిలు కోసం. తనలాగే వచ షు.
ఇంకోనాడు పార్కుముందు ఎదురయ్యాడు- ఆ ను
కోటేశ్వర్రావ్‌తో వైభవంగా పరిణయం చేసుకున్నాడు.

పూజల ఫలితం, గాజుల మహిమ పనిచేం ఉం
మొదలు పెట్టిందనుకుంది. అతను ఎంప్ల న్
ఎక్స్చేంజ్‌లో ఉద్యోగినని చెప్పినప్పుడు గా ్న
ఆనందంతో ముద్దు పెట్టుకుంది. ఎంతైనా మః ము
గలవి కదా! అనమర్థులను, సోమరిపోతు ను
తన దగ్గరికి రానిస్తాయా- అని అనుకుంది. అ ప
యింటికి రావడం మొదలెట్టాడు. యితనితో క
పెళ్ళయి పోతుందేమో అనుకుంది. ఎక్కడ
దూరపు బంధుత్వం కూడా వుందని, అతనే యిం

చెప్పి వొప్పించినప్పుడు. ఆ అనుభూతిని, ఆనందా వేశాల్ని చిన్ని గుండెలో యిముడ్చుకోలేక గాజుల్ని దేవుడి ముందు పెట్టి నమస్కరించి కళ్ళకద్దుకుని మళ్ళీ తొడుక్కుంది. వసంత కోటేశ్వర్రావుని ప్రేమించిందో లేదో చెప్పడం కష్టం కాని, అత నితో పెళ్ళి నిశ్చయమైనప్పుడు ఆకాశాన్నందు కున్నంత ఆనందం, ఏదో కొండను వంచేసినంత సంతోషం, సుశీలను, శకుంతలను మించిపోతున్నా ననే ఆవేశం కలిగాయి.

పెళ్ళి మామూలుగా జరిగింది. వసంతకు గొప్పగా అనిపించింది. మామూలుజీవితం నిండుగా వుందనిపించింది. అతను ఉద్యోగం మానేయమన్న ప్పుడు ఎంతో మంచి ఉదాత్తమైన విషయం చెప్పా

డనిపించింది. పెళ్ళవుతుందో లేదో అనుకున్న వసంతకు పెళ్ళికావడం గొప్ప సంతృప్తి నిచ్చిం దనుకున్నారు అందరూ. నెలరోజులు సంతృప్తిగా గడిచాయి. ఆఫీసు లో తీసుకున్న సెలవులయిపోయి మళ్ళీ డ్యూటీలో చేరిన రోజు వొచ్చినప్పుడు "ఎంతో కష్టపడి సంపాదించు కుని, ఎంతో ఇష్టంతో చేస్తున్న ఉద్యోగం వదలడా నికి పోనీ యిద్దరం ఉద్యోగాలు చేద్దాం. పిల్లా పీచు లేనిది యింట్లో నీకు ఎలా పొద్దుపోతుంది," అని ఛిర అన్నప్పుడు. అతని అభ్యుదయ భావాలకు మురిసిపోయింది. పేకాటలో డబ్బు సంపాదించుకొచ్చిన భర్త ఎంతో అతక నేర్పిన నేర్పరిగా కనిపించాడు. ఎవరో సినిమాలో వేషం

యస్పిస్టానంటే నెల జీతమంతా మద్రాసులో పెద ఇల్లి రావడంవల్ల అతనిలోని గొప్ప కళాకారుడు దర్శన మిచ్చాడు. అప్పుడప్పుడు తాగి రావడం, దనికులతో స్నేహం చేయడం కార్లలో తిరుగుతూ వుండడం ఎంతో గొప్పగా అనిపించింది. రాను రాను అతను తన జీతం యింట్లో యివ్వకపోగా వసంత జీతాన్ని తీసుకు పోవడం. ఆమెకు కొంచెం కష్టమనిపించినా—భార్య డబ్బులు కదా అనో, ఆడదాని కష్టార్జితం అనో పట్టింపులు పెట్టుకోక కలిమిడిగా తిరిగే భర్త మనస్తత్వం ఎంతో ఉదాత్తంగా ఊహించుకుంది.

వుండి వుండి కోటేశ్వర్రావు యింటికి రాలేదు ఓ రోజు. మరునాడు కూడా రాలేదు. వసంత గాబరా పడింది. అదే ఆందోళన. ఎటు వెళ్తున్నట్టు చెప్పలేదు. ఎందుకు రాలేదో అర్థం కాలేదు. యాంత్రికంగా ఆఫీసుకు వెళ్ళొచ్చింది. ఆఫీసులో ఏ పని చేసిందో జ్ఞాపకం లేదు. ఒకవేళ ఆ 'చనః ఎటు వెళ్ళి వుంటాడు? ఒడిచి పెట్టి ష డలేక పొయ్యేవాడు కదా' భయం గుండెను పి కుతున్నట్లనిపించింది చీకటి వేళ వచ్చాడు. ం ఇటికి రాకపోవడానికి కారణమేమిటో చెప్పలేదు కావుడిగా డబ్బేమైనా వుంటే యివ్వమన్నాడు. మంతా యిదివరకే యిచ్చేసిన వసంత ఏమీ ంది. ఓవారంలో విడిపించుకొస్తాను. బంగారు లివ్వమన్నాడు. వసంతకు దుఃఖం ఆగలేదు. ప్ప మొదలెట్టింది. యింటికి రాకుండా ఎక్క డో తిరుగుతున్నందుకు గొణుక్కుంది. ంట్లోంచి బంగారు గాజులు తీసుకుపోవడం వుండదని వాటి రూపాయలింకా అందజేయలేదని తన స్వంతం యింకా కాలేదని గొణుగుతూనే ప్పంది. యేడుస్తూనే గొణిగింది. చెబుతూనే యేడ్చింది. తాగొచ్చాడేమో వాసన....గదంతా నిండింది.

ఐదు నిమిషాలు చూశాక, 'అబ్బా యిది అచ్చంగా ఆడదేరా' అనుకున్నాడు. బలవంతంగా గుంజుకుని వెళ్ళడానికి ప్రయత్నించాడు. ఆమె విదిలించి యేడ్పు ఎక్కువ చేస్తూ బిగ్గరగా తన దురదృష్టాన్ని తలుస్తోంది-'నోర్మూయ్' అన్నట్టు దవడలు వాయగొట్టాడు. గుంజుకునే యత్నంలో గాజులు కొన్ని పగులగొట్టాడు. బంగారు గాజులు చేతిలోకొచ్చిన మరుక్షణం అతను బజార్లో పడ్డాడు. విషయమేమిటో అని పక్క పోర్షన్లో వాళ్ళు బయటి కొచ్చారు తటాలున లేచి దఢాలున తలుపేసి వచ్చి మంచంలో పడింది. పగిలిన గాజు ముక్కలు గీరుకుపోయి చేతుల్నిండా రక్తం అయింది. వెక్కి వెక్కి యేడ్చే ఏడుపునిండా ఆలోచనలు. తన విషయం తెలిసి పుట్టింట్లో అందరూ ఏడుస్తున్నట్టు చుట్టు ప్రక్కల వాళ్ళు నవ్వుకుంటున్నట్టు. సుశీల నొచ్చుకుంటున్నట్టు. శకుంతల హేళనగా నవ్వుతున్నట్టు అనిపించింది. పులినిచూసి వాతలుపెట్టుకున్నటు. గాజుల్ని. మొక్కుల్ని నమ్ముకుంటావా? అని ప్రశ్నిస్తోంది మనసు. భర్తను మెల్లగా దారిలో పెట్టుకో అని చెప్తోంది సుశీల. ఏమైనా చెయ్యి కాని నీకో వ్యక్తిత్వం లేకుండా మాత్రం బతక్కు అని ఉపన్యసిస్తోంది శకుంతల. శకుంతల మాటలెన్నో జ్ఞాపకానికొచ్చాయి. గాజుల మహిమకాదు, మన్ను కాదు. నువ్వుద్యోగం చేస్తున్నావనీ సంపాదించి పెడతావని ఆశపడే భర్తల్లో పీకోటేశ్వర్రావొకడు అని శకుంతలఅంటున్నట్టనిపించింది.... ఆలోచనల్ని కొడుతున్నట్టుగా వస్తున్నవి యేడ్పు. యేడ్పును పల్లిస్తున్నట్టుగా మగత....మగత నాక్రమించుకున్నట్టుగా నిద్ర.

వసంత కళ్ళు తెరిచింది. నిజంగా కళ్ళు తెరిచింది. కళ్ళు తెరిచేవరికి చీకటిగా వుంది. వెలుగు కోసం కిటికీ తెరిచింది. బయట కూడా చీకటిగా వుంది. వెలుగును ప్రసవించే స్థితిలో కాలం కళ్ళు మూసుకున్నట్టుగా వుంది. గాలి మాత్రం చల్లగా తగిలింది. ప్రాణంతేలికపడింది. ఎంతరాత్రయిందో తెలీలేదు. లేచి లైటువేసింది.

మూఢ నమ్మకాలు పగిలినట్టుగా చేతిమీద రక్తం మరకలు కనిపించాయి. ✻

పొ పో

మాస్టారు, రెండో తరగతి కుర్రాడికి గుణింతాలు దిద్దిస్తున్నాడు.

మాస్టారు: పె, పే, పై
కుర్రాడు: పె, పే, పై
మాస్టారు: పొ, పో
దొరికిందే సందు కదా అని కుర్రాడు వెళ్ళిపోయాడు.

-ఎస్. సురేంద్రబాబు (పలమనేరు)*

